ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం అడుగులు వేస్తున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత మరింత పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. రాజస్థాన్, జైసల్మేర్ జిల్లా , రామ్‌గఢ్‌లో 20 కిలోవాట్ల FM ట్రాన్స్ మిటర్‌ను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు వర్చువల్‌గా ప్రారంభించారు.

3. ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పో వడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది.

4. ఈరోజు, రేపు దేశంలోని వాయువ్య ప్రాంతాలలో ఈదురు గాలులు , ఉరుములు, వడగండ్లతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NEW DAY PM-NITI AAYOG**

'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం అడుగులు వేస్తున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత మరింత పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ,

కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరయ్యారు. "వికసిత్ భారత్ 2047 కోసం సమగ్ర మానవాభివృద్ధి" అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సమావేశం జరిగింది. వయస్సు , ప్రాంతం, లింగం, సామాజిక-ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి భారతీయుడి సంక్షేమం , అభివృద్ధిని సాధించడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితి ని ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశం మాత్రం పూర్తి ఆత్మవిశ్వాసం , సంకల్పంతో తన వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం , చర్చలు, ఆలోచనల మార్పిడి అనేవి వాటి సంబంధాలకు మార్గదర్శకంగా ఉండాలని ప్రధాని సూచించారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకుంటూ , వికసిత్ భారత్ సాధన కోసం కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ ఒక అద్భుతమైన ఉమ్మడి వేదికగా కీలక పాత్ర పోషించగలదని అన్నారు.

NSD

**REV VAISHNAW-JAIPUR**

కేంద్ర సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు జైపూర్ లోని ఆకాశవాణి ప్రాంగణంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లా రామ్‌గఢ్‌లో 20 కిలోవాట్ల FM ట్రాన్స్‌మిటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో రాజస్థాన్ రాష్ట్రంలో మొత్తం ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ల సంఖ్య 39కి పెరిగింది. ఈ సరికొత్త ట్రాన్స్ మీటర్ సరిహద్దు ప్రాంతాలలో దాదాపు 80 కిలో మీటర్ల పరిధి వరకు రేడియో ప్రసారాలను అందిస్తుంది . దీని ద్వారా స్థానిక ప్రజలకు విస్తృతమైన సమాచారం, విద్యా, వినోద కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయి . ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ... కాశ్మీర్ నుండి కచ్ వరకు దేశంలోని సరిహద్దు ప్రాంతాలన్నింటిలో కొత్త ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్లు, బ్రాడ్‌కాస్టింగ్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆకాశవాణి , దూరదర్శన్ ప్రసారాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.

NSD

**PM G7 VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 14 నుండి 18 వరకు ఫ్రాన్స్ , స్లొవేకియా దేశాలలో పర్యటిస్తారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ , అదనపు కార్యదర్శి పియూష్ శ్రీవాస్తవ ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ఈనెల 15 నుండి 17 వరకు ఎవియాన్‌లో జరిగే 52వ జీ 7 సదస్సులో ప్రధానమంత్రి పాల్గొంటారు. జీ 7 సదస్సులలో భారతదేశం పాల్గొనడం ఇది 13వ సారి కాగా , నరేంద్రమోదీ వరుసగా ఏడవసారి ఈ సదస్సుకు హాజరవుతున్నారు.

**S/B SIBI GEORGE**

జూన్ 16, 17 తేదీల్లో కూటమిలో సభ్యులు కాని ఇతర ముఖ్యమైన దేశాలు , అంతర్జాతీయ సంస్థలతో ప్రత్యేకంగా సదస్సులు నిర్వహిస్తారు. ప్రధానమంత్రి మోదీ ఇతర ఆహ్వానిత దేశాల నాయకులతో కలిసి వీటిలో పాల్గొంటారు. ఈ చర్చలు ప్రధానంగా అంతర్జాతీయ భాగస్వామ్యాల పునరుద్ధరణ, అభివృద్ధిలో సంఘీభావం , సమతుల్య వృద్ధిని పెంపొందించడం , కృత్రిమ మేధస్సు, సమర్ధవంతమైన అమలుపై దృష్టి సారిస్తాయి. శాంతి , భద్రత, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో భారతదేశం పోషిస్తున్న పాత్రకు గుర్తింపుగానే ఈ సదస్సుకు ఆహ్వానం లభిస్తోందని అధికారులు తెలిపారు.

NSD

**INTER- MINISTERIAL**

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... ఈ ఘోర ఘటనపై ప్రభుత్వం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ , న్యూఢిల్లీలోని యూఎస్ ఛార్జ్ డి ఎఫైర్స్ ను సమన్లు జారీ చేసి

పిలిపించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో నౌకలపై నిరంతరం జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జైస్వాల్ చెప్పారు.

S/B-RANDHIR JAISWAL

పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై ఇటీవల జరుగుతున్న దాడుల పట్ల కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ నావికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ , దేశంలో ఇంధన సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ముడి చమురు , పెట్రోల్, డీజిల్, LPG, సహజ వాయువు సరఫరా పూర్తిగా స్థిరంగా ఉందని, మన దేశీయ రిఫైనరీలు వాటి గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు.

NSD

**SC-HOMEMAKERS**

సుప్రీంకోర్టు ఈరోజు ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరిస్తూ గృహిణులను కేవలం ఇంటిపనులకే పరిమితం చేయకుండా , కుటుంబాలను, భావితరాలను తీర్చిదిద్దడంలో వారు పోషిస్తున్న పాత్రకు గానూ వారిని "దేశ నిర్మాతలు" గా గుర్తించాలని పేర్కొంది. రహదారి ప్రమాదాలలో గృహిణులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు చెల్లించే నష్టపరిహారాన్ని లెక్కించడానికి, వారు చేసే ఉచిత గృహ సేవలను నెలకు కనీసం 30 వేల రూపాయలుగా ఆర్థికంగా విలువ కట్టాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఇళ్లను నిర్వహించే మహిళలను కేవలం "హోమ్‌మేకర్స్" అని పిలవడం వల్ల సమాజానికి వారు అందిస్తున్న సహకారాన్ని తక్కువ చేసి చూపినట్లవుతుందని కోర్టు వ్యాఖ్యానించింది . జస్టిస్ సంజయ్

కరోల్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం... పిల్లల పెంపకం , ఇంటి నిర్వహణ వంటి ఉచిత గృహ శ్రమకు గణనీయమైన ఆర్థిక విలువ ఉందని నొక్కి చెప్పింది.

NSD

**IMD**

ఈరోజు, రేపు దేశంలోని వాయువ్య ప్రాంతాలలో ఈదురు గాలులు , ఉరుములు, వడగండ్ల తో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ బెంగాల్‌లలో రాబోయే 5 నుండి 7 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని , అలాగే కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ కాశ్మీర్ , లడఖ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ఈ రోజు బలమైన గాలులతో కూడిన తుఫానులు , ఉరుములు, వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**SWATI DP-I 11.06.2026**

## NEW DAY PM-NITI AAYOG

Prime Minister Narendra Modi has said that despite the world passing through a period of uncertainty and instability, India continues to advance on its growth trajectory with confidence and determination. Chairing the 11th Governing Council Meeting of NITI Aayog at Rashtrapati Bhavan in New Delhi, Mr Modi said, as India progresses towards achieving the vision of Viksit Bharat, the collective responsibility of the Centre and States becomes even greater. The Prime Minister said, cooperation, dialogue, and sharing should guide interactions among the States. He said, NITI Aayog can play an important role as a platform for collaboration, enabling States to exchange ideas and work together towards the vision of Viksit Bharat.

The Prime Minister highlighted that creating the right ecosystem for the country's youth through quality education, demand-driven skilling and employment opportunities must remain a priority. Mr Modi added that empowered youth will be the driving force behind the journey towards Viksit Bharat. He said, India has signed Free Trade Agreements with many

countries to create new opportunities for growth and exports. The Prime Minister said these agreements also present a significant opportunity for the MSMEs, enabling them to prepare for global markets by adhering to international standards and enhancing competitiveness.

The Prime Minister said, women-led development is a cornerstone of the vision of Viksit Bharat. He said, from farming and startups to science and innovation, Nari Shakti is contributing across the domains. Mr Modi said, states should prioritise education, skilling, safety and empowerment of women to unlock their full potential and drive India's development journey.

The meeting is deliberating on measures to promote entrepreneurship, enhance skilling, and create sustainable employment opportunities across the country. Discussions also focuses on collectively charting an implementation roadmap that leverages key enablers, including governance, digital public infrastructure, and partnerships, while ensuring accountability and measurable impact.

The theme of this year's meeting is "Inclusive Human Development for Viksit Bharat @2047," which emphasises the well-being and development of every Indian, regardless of age, region, gender, or socio-economic background. The Governing Council deliberates on strategies to realise this vision and translate it into concrete, measurable outcomes for citizens nationwide.

The meeting has brought together Chief Ministers and Lieutenant Governors from across the country to discuss the Inclusive Human Development Framework, anchored around four core pillars. These are Foundational Human Capital and Future-Ready Skills; Productive Employment, Entrepreneurship and Decentralised Growth; Health, Nutrition and Well-being; and Equity and Dignity for All.

<><><>**DIPENDRA/1353**

**PARAS EP I 11.6.26**

**PM G7 VISIT**

Prime Minister Narendra Modi will be on a visit to France and Slovakia from 14th to 18th of this month to participate in the upcoming G7 Summit. Briefing media in New Delhi this afternoon, Secretary (West) in the Ministry of External Affairs, Sibi George said, this will be a highly productive and wide ranging visit. He added that the visit spans three destinations in France - Nice, Evian and Paris, and Slovakia.

Secretary (West) said that at the invitation of President of

France, Emmanuel Macron, Prime Minister Modi will be traveling to Evian to participate in the 52nd G7 Summit to be held from 15th to 17th June. India has been invited as a partner country. Mr George said, the visit will provide an opportunity for Prime Minister to engage with world leaders present at the G7 Summit on issues of importance to India as well as to the Global South. This will be India's 13th participation at the G7 Summit and Prime Minister Modi's seventh consecutive participation at the G7 Summit.

**(S/B SIBI GEORGE)**

Secretary (West) said that 16th and 17th June are dedicated to Outreach Sessions of the G7 Summit. Prime Minister will participate in this along other invited countries. The discussions will broadly focus on the renewal of international partnerships, and development solidarity, fostering shared and balanced growth, and effective and efficient rollout of Artificial Intelligence. Mr George said, India's regular participation at the G7 Summits reflects the increasing recognition of India's role and contributions in addressing global challenges relating to peace, security, development and environmental sustainability.

**(S/B SIBI GEORGE)**

The G7 Summit under the French Presidency has chosen some key priorities for the current year. These are reducing excessive macro economic imbalances, and fostering shared growth, renewing international partnerships and development solidarities, strengthening the resilience of criticla mineral value chains, protecting minors online, and settling major geopolitical crises. On the sidelines of the Summit, the Prime Minister is also expected to hold bilateral meetings and discussions with G7 countries, partner countries and international organisations. Some of the countries invited for the Summit include South Korea, Kenya, Brazil and Egypt as partner countries. Other invited international organisations include the World Bank, African Development Bank, International Monetary Fund, and OECD.

Additional Secretary (Europe West), Piyush Srivasta said, during the visit to Nice, the Prime Minister will hold comprehensive discussions with President Macron covering full range of areas of bilateral partnership, and exchange views on regional and international issues of importance. Prime Minister Modi will also jointly inaugurate Bharat Innovates along with President Macron. On the last leg of his visit to France, Mr Modi will continue bilateral engagements in Paris, including addressing Viva Tech Summit, which is Europe's premier technology and startup conference.